




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

ఆదివారం 5 అక్టోబర్ 2025

పేజీలు 8


# "ఆటో" గేర్ మార్చిన కూటమి



- ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం
- ఆటో డ్రైవర్లకు మెగా చెక్కు అందించిన చమర్తి
- రాజంపేటలో 1290 మంది లబ్ధిదారులు
- రాజంపేట ఆటో డ్రైవర్ల ఖాతాలో ఒక కోటి 93 లక్షల 50వేలరూపాయలు జమ
- ఆటో డ్రైవర్లకు ఏడాదికి ఒక్కొక్కరికి 15000 వేలు చొప్పున ఆర్థిక సాయం
- తొలి ఏడాదిలో రాష్ట్రంలో 2,90,669 టాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు లబ్ది
- ఆటో డ్రైవర్ల సేవలో 436 కోట్ల మేర వారి ఖాతాల్లో జమ
- ఎన్నికలలో హామీ ఇవ్వని పథకం ఆటో డ్రైవర్ సేవలో
- రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు



ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు హామీ ఇవ్వనప్పటికీ నేడు ఆటో డ్రైవర్లకు సాయం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం నేడు ఆటో వాలాకు ఆర్థిక సహాయం కార్యక్రమం అని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.శనివారం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని రాజంపేట లో ఘనంగా నిర్వహించారు.ముందుగా నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి రాజంపేట టిడిపి ఇన్చార్జితో కలిసి ఆటో డ్రైవర్లు పాలాభిషేకం చేశారు.

**రాజంపేట,మేజర్ న్యూస్ :** అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాజంపేటలో ఆటో డ్రైవర్ల కుటుంబాల అర్హులకు ఇండ్ల పట్టాలు అంది స్తామని,



మహిళలకు ఉచిత బస్సు పథకం వలన ఎక్కడ ఆటో అన్న లు ఇబ్బంది పడతారో అని మంచి మనసుతో కూటమి ప్రభుత్వం ఏడాదికి 15000 ఆర్థిక సాయం అందిస్తున్నామని,మంచి ప్రభు త్వం మన ప్రభుత్వం అందరికీ మేలు చేస్తుందని ఆయన తెలియజేశారు.వైసిపి ఐదేళ్ల పాలనలో అరాచకాలు విధ్వంసాలు తప్ప మంచి జరగలేదని, కూటమి ప్రభు త్వంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతాయని


మిగతా 2లో


## ప్రజారవాణా వ్యవస్థలో

# ఆటోడ్రైవర్ల పాత్ర క్రియాశీలకం

✦ ఆటో డ్రైవర్లతో ఏర్పడిన భావోద్వేగ బంధం మరువలేను ✦ ఎమ్మెల్యే షాజహాన్ బాష

✦ అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ✦ ఆటో డ్రైవర్ల శ్రేయస్సుకే వాహనమిత్ర పథకం



**మదనపల్లె,మేజర్న్యూస్ :** గ్రామాలు,పట్టణాల ప్రజారవాణా వ్యవస్థలో ఆటో డ్రైవర్ల పాత్ర కీలకమని,విద్యార్థి దశలో ఆటోడ్రైవర్లతో ఏర్పడిన భావోద్వేగ బంధాన్ని మరిచిపోలేనని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.శనివారం మదన పల్లెలోని కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,





మిగతా 8లో


# మా గోడు వినిపించుకోండి మహాప్రభో



- 32 మంది( యానిమేటర్లు) వివోఏల ఇబ్బందులు పట్టవా?
- ఆన్లైన్లో పని భారం ▪ 5జి మొబైల్స్ సిమ్ కార్డులు.ఎక్కడ?
- ఒంటిమిట్ట వివోఏల యూనియన్ అధ్యక్షుడు కొండయ్య
- ఏపిఎంకు డిమాండ్ల పత్రం సమర్పణ




**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మం డల పరస్పర సహాయక సహకార సంఘంలో పనిచేస్తున్న 32 మంది వివోఏ ల బాధలు అర్జీ రూపంలో వారి కష్టాలు ఏపిఎం అశోక్ రెడ్డికి శనివారం సమర్పించారు. 32 మంది వివోఏల డిమాండ్ల పట్టిక : 1. బకాయి వేతనాలు చెల్లించాలి 2 .5జి మొబైల్స్ సిమ్ కార్డులు ఇవ్వాలి 3. ఆన్లైన్ పని భారంతగ్గించాలి4. కాలపరిమితి మూడు సంవత్సరాల సర్కులర్ రద్దు చేయాలి 5. కనీస వేతనాలు చెల్లించాలి.6 .హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలి 7. 10 లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి8. అర్హులైన వారికి. సీసీగా ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి 9. రెండు సంవత్సరాల


మిగతా 8లో

# "ఆటో" గేర్ మార్చిన కూటమి







రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. మా బాధలు అర్థం చేసుకున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ మా బాధలు గమనించి నారా చంద్రబాబు నాయుడు ఏడాదికి ఒక్కొక్కరికి 15000 ఆర్థిక సాయం చేయడం చాలా సంతోషం గా ఉందని,ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు కి, పవన్ కళ్యాణ్ కి, యువ నాయకులు నారా లోకేష్ కి, రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు.గేర్ మార్చిన ప్రభుత్వం : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ప్రభుత్వం పై అసంతృప్తితో ఉన్న ఆటో వారికి ప్రభుత్వం ఏడాదికి 15000 చొప్పున ఆర్థిక సహాయం అందజేసి ఆటో గేర్ మార్చి ఆటో అన్నల అసంతృప్తిని పోగొట్టారు. మొత్తానికి కూటమి ప్రభుత్వం మరో పథకంతో మరో వర్గాన్ని కూడా తన వైపు తిప్పుకునేలా గేర్ మార్చింది అని చెప్పవచ్చు.ఈ కార్యక్రమంలో రాజంపేట కలెక్టర్ భావన, ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, పలువురు అధికారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## వోట్ చోర్ గద్ది చోడ్ కార్యక్రమం ప్రారంభం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్** : జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన వోట్ చోర్ గద్ది చోడ్ కార్యక్రమాన్ని శుక్రవారం నాడు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణ అధ్యక్షుడు షేక్‌బాబాసర్దార్ గడపగడపకు సంతకాల సేకరణ కార్యక్రమమును రాయుడు కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానికంగా పెద్ద ఎత్తున ఆదరణ లభించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం వివిధ రకాలుగా ప్రజల ప్రాథమిక హక్కు అయినా ఓటును దొంగలించి దొడ్డదారిన అధికారంలోకి వచ్చిందన్నారు. పెద్ద ఎత్తున ఓటర్ల జాబితాను తమకు అనుకూలంగా మార్పు చేసుకుని ఓట్ల దొంగతనానికి పాల్పడుతుందని ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ భాష, డిసిసి అధికార ప్రతినిధి మన్సూర్ అలీ, ఉపాధ్యక్షుడు దర్బార్ భాష, ఉపాధ్యక్షుడు చెన్నకృష్ణ, మహిళా అధ్యక్షురాలు స్వజన రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు నాగార్జున, సుండుపల్లి అధ్యక్షుడు సల్మాన్, చిన్నమండెం మండల అధ్యక్షుడు షబ్బీర్, షేక్ మహబూబ్ అలీ, షేక్ రెహనా, రెడ్డమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ సమస్యల పరిష్కారమే గ్రామసభల ముఖ్య ఉద్దేశ్యం

– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి స్పష్టం

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :**

పంచాయతీలో నెలకొన్న సమస్యల పరిష్కారమే గ్రామసభల ముఖ్య ఉద్దేశ్యమని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పేర్కొన్నారు.గురువారం స్థానిక సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి మంజుల అధ్యక్షతన గ్రామసభ జరిగింది.ఈ సభకు ముఖ్యఅతిథిగా సర్పంచ్ పసుపులేటి చలపతి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో మౌలికసదుపాయాల కల్పన,పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. అదేవిధంగా అర్హులందరికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ పారదర్శకంగా అందజేస్తున్నామ న్నారు. పంచాయతీ ప్రజల శ్రేయస్సు కొరకు నిరంతరం పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేస్తున్నారు.అనంతరం పంచాయతీ కార్యదర్శి మంజుల మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఏడాదిలో నాలుగుసార్లు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కురవంక పంచాయతీని సర్పంచ్ పసుపులేటి చలపతితో కలిసి అన్నివిధాల అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పంచా యతీలో పరిశుభ్రతకు ప్రాధాన్య తనిస్తున్నామ న్నారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులకు పెండింగులో ఉన్న మూడు నెలలు వేతనాలను వారికి అందే విధంగాచర్యలుతీసుకుంటున్నామ న్నారు.పాలనను నేరుగా ప్రజల దగ్గరికి తీసుకెళ్లి జాతిపిత గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయడమే తమ సంకల్పమన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీఉపసర్పంచ్‌నాగరాజు,వార్డు సభ్యులు,పంచాయతీ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తులకు వాసవాంబదేవి అలంకారంతో దర్శనం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు స్థానిక ఆర్యవైశ్య సమా జంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆర్యవైశ్యుల కులదేవత వాసవి కన్యక పరమేశ్వరిదేవి వాసవాంబా దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రైల్వేకో డూరులోని ఆర్యవైశ్యులందరూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా మండలి ,ఆర్యవైశ్య సమాజం, కన్యకా పరమేశ్వరి దేవస్థానం సభ్యులందరూ పాల్గొనడం.

## ఏపీఎండిసి మోడల్ స్కూల్‌లో అకస్మికంగా సెక్యూరిటీ గార్డ్ రవితేజ మృతి

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట ఏపీఎండిసి మోడల్ స్కూల్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న రవితేజ (27) అకస్మాత్తుగా మరణించాగా ,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జి ,కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆసుపత్రికి చేరుకొని రవితేజ మృతదేహాన్ని సందర్శించి, అతని హఠాన్మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుం బానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సేవలో పథకం కార్యక్రమం



## స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు

**సిద్ధవటం మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి సూపర్ సిక్స్ కార్యక్రమం అమలు చేస్తున్నారు. దానిలో భాగంగా శ్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు కల్పించారు. ఈ పథకం ద్వారా ఆటోవా లాలకు తలెత్తిన ఇబ్బందులను ముందుగానే గుర్తించి వారికి సంవత్సరానికి 15000 అందించే విధంగా మాటిచ్చారు. దానికి అనుగుణంగా ఈరోజు వారికి ఆటో డ్రైవర్ల సేవలో అనే వినూత్న కార్యక్రమం ప్రవేశపెట్టి ఆటో డ్రైవర్ల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు 15000 చేరే విధంగా పథకం ప్రారంభించి ప్రతివారికి సంక్షేమ పథకం అందుతుందని మరోసారి నిరూపించారు.ఈ కార్యక్రమాన్ని టీడీపీ రాజంపేట నియోజకవర్గము ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మాధవరం 1 గ్రామంలో రాష్ట్ర నూర్ భాషా దూదేకుల వెల్ఫేర్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ నాగూరు వీరభద్రుడు , గ్రామ సచివాలయ సిబ్బంది తెలుగుదేశం యూనిట్ ఇన్చార్జులు, బూత్ కమిటీ కన్వీనర్స్ మరియు గ్రామ ప్రజలు తదితరులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15000 చొప్పున అందించేందుకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం ముందు ముందు ఎంతో గొప్పగా నిర్వహించబడుతుందని ప్రతి పేదవాడికి ప్రభుత్వం తరపున సంక్షేమ పథకం అందే విధంగా కూటమి ప్రభుత్వం అధికారులను సమయత్తం చేస్తోందని ప్రజల ఆశీర్వాదాలు కూటమి ప్రభుత్వం మీద, నారా చంద్రబాబు నాయుడు మీద ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది విష్ణు, హరీష్ మరియు గ్రామంలోని టిడిపి నాయకులు పెగడ హరి ప్రసాద్,కరమళ్ళ భాష, ఖాదర్ బాషా, మురళి, కమల్ బి, వెంకటసుబ్బయ్య, నరసింహులు, గణేష్ అలాగే ఆటో డ్రైవర్ల సేవలో పథకం లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకు శ్రీరామరక్ష



## – ఆ పార్టీ మండల అధ్యక్షుడు పులి శివారెడ్డి వెల్లడి

**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన డిజిటల్ బుక్ కార్యకర్తలకు శ్రీరామరచ్చగా నిలుస్తుందని వాల్మీకిపురం మండల వైసీపీ అధ్యక్షుడు పులి శివారెడ్డి అన్నారు.శనివారం వాల్మీకిపురంలో వైసీపీ నాయకులు డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రెడ్ బుక్ పేరిట వైసీపీ నాయకులు కార్యకర్తలపై తప్పుడు కేసులు,అరాచకాలు,వేధింపులు ఎక్కువైపోయాయని,వైసీపీ నాయకులు, కార్యకర్తలను వేధించడమే అజెండాగా కూటమి పాలన సాగుతోంది తప్ప ప్రజల సంక్షేమాన్ని,గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం,పాలకుల ద్వారా వేధింపులు,అన్యాయాలకు గురైన వారు క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ బుక్ లో తమకు జరిగిన అన్యాయాన్ని నమోదు చేయాలని,దీనిపై ప్రభుత్వం వచ్చిన తర్వాత వేధించిన వారిపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు.వేధింపులకు గురిచేసిన వారు ఎంతటి వారైనా,ఎక్కడున్నా తప్పించుకోలేరని,మూల్యం చెల్లించుకోవాల్సిందే అన్నారు.కూటమి ప్రభుత్వ పాలన పట్ల ఏడాదిన్నర కాలానికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత,అసంతృప్తి నెలకొందని,వైసీపీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు కూటమి పాలకుల వైఫల్యా లను ఎండగట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నీళ్ల భాస్కర్,అబ్దుల్ కలీమ్,చలపతి,సురేష్ కుమార్ రెడ్డి,రఘు, రవి, సుధాకర్, వెంకట స్వామి, సత్య,ఖాదర్ బాషా,కుమార్,చంద్రాచారి,నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

# సాయి నగర్‌లో ఘనంగా విజయదుర్గ అమ్మవారి గ్రామోత్సవం



## టిడిపి బీసీ నాయకులు పుత్త బాబు

**సిద్ధవటం మేజర్‌న్యూస్** : సిద్ధవటం మండలం ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ సాయి నగర్లోని భద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ విజయదుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా శనివారం విజయదుర్గ అమ్మవారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.మహిళలు కోలాటాల నడుమ అమ్మవారి గ్రామోత్సవం కొనసాగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. విగ్రహదాత పి ఆర్ బి హ్యాండ్లూమ్ అధినేత పుత్తా రామభద్రయ్య కుమారులు పుత్తా బాబు, నాగభూషణం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల రోజువారీ అలంకారాలు వైభవంగా జరిగాయి.కోలాటాలు, భాజ భజంత్రీలు జన సంద్రోహంతో నిమజ్జనానికి తరలించారు ఈ సందర్భంగా టిడిపి బీసీ నాయకులు పుత్తా బాబు మాట్లాడుతూ గత ఏడేళ్లగా దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు జరుపుతూ ప్రత్యేక కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలతో అమ్మవారిని చివరి రోజున నిమజ్జనానికి తరలింపు చేశామని దేవీ నవరాత్రులలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం హర్షించదగ్గ విషయమని అమ్మవారిని నమ్మిన వారికి కొలువై తీరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పీలేరు జర్నలిస్ట్ కాలనీలో దొంగలు పడ్డారు



**పీలేరు మేజర్‌న్యూస్** : పీలేరు లోని తిరుపతి రోడ్డులో ఉన్న జర్నలిస్టుల కాలనీలో శుక్రవారం రాత్రి దొంగలు పడి దోచుకుని వెళ్లారు. వివరాలు ఇలా ఉన్నాయి ఈ కాలనీలో సుమారు 30 కుటుంబాలు ఉన్నాయి. ఈ కాలనీ రెండు సంవత్సరాలకు మునుపు జర్నలిస్టులతో పాటు ఇతరులు తీసుకున్నారు . ఈ కాలనీ బోడుమల్ల వారి పల్లి గ్రామంసర్వేనెంబర్652/10లో ఉన్నది. కాలువలు, విద్యుత్ దీపాలు మాత్రం ఏర్పాటు చేశారు. సిసి రోడ్లు ఇంకా వేసుకోలేదు. శుక్రవారం రాత్రి– విద్యుత్ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్న రాజేష్ ఇంట్లో చోరీ జరిగింది. దొంగలు ఇంటి ముందర ఉన్న ఇనుప గేటును తొలగించి ఇంటి ముఖ ద్వారంమును పగలగొట్టి చొరబడి– 36 గ్రాముల బంగారు ఆభరణాలు, అర్ద కిలో వెండి వస్తువులు, విలువైన పట్టు చీరలు, నగదు రూ.20 వేలు ను దోచుకెళ్లారు . ఇంటి యజమాని– దసరా సెలవులు ఉండటంతో స్వగ్రామం కె.వి పల్లి మండలం మంచాలు మంద కు వెళ్ళారు. శనివారం ఉదయం తన ఇంటికి వచ్చి చూడగా చోరీ జరిగిందని తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# వివాహ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శనివారం రాత్రి కలాంజలిగార్డెన్స్‌లో పుల్లంపేట మండలం కేతారాజపల్లి కీ చెందిన వైస్సార్సీపీ సినియర్ నాయకులు నల్లమారు క్రిష్ణ రెడ్డి ధనలక్ష్మి ల కుమార్తె విష్ణుప్రియ, గోవర్ధన్ రెడ్డిలవివాహరిసెప్షన్‌కుహాజరైకాబోయే వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులుశివప్రసాద్‌రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రమణారెడ్డి మండలానికి చెందిన వైసీపీ నేతలు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# రైల్వేకోడూరులో చింతాల వివాహ మహోత్సవంలో బత్యాల



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : శనివారం రైల్వేకోడూరు పట్టణం మద్రాస్ రోడ్ లోని తులసీరామ్ కళ్యాణ మండపం నందు జరిగిన స్థానిక పట్టణంలోని కృష్ణానగర్ కు చెందిన చింతాల చంద్రశేఖర్ కుమారుని వివాహ మహోత్సవంలో నరేంద్రసాయి, నిహారిక అను నూతన వధూవరులను మాజీ ఎమ్మెల్సీ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మదనపల్లె జిల్లా ఏర్పాటుపై నేడు రౌండ్ టేబుల్ సమావేశం

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన మదనపల్లె జిల్లా సాధన కోసం తొలివిడతలో 633 రోజుల పాటు జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా,పరోక్షంగా భాగస్వాములైన మీకు ప్రత్యేక అభినందనలు తెలిజేస్తూ రాజకీయ పార్టీల నేతలకు,ప్రైవేట్ విద్యా సంస్థల అధినేతలకు,ప్రజా సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు,కుల సంఘాల నాయకులకు,జర్నలిస్టులకు, కార్మిక సంఘాల నాయకులకు,విద్యార్థి,ఉద్యోగ సంఘాల ప్రతినిధులుకు,వ్యాపార సంఘాల నాయకులకు,మైనార్టీ సంఘాల నాయకులకు,మేధావులకు, మహిళలకు రెండో దశ ఉద్యమంలోకి సాధరంగా ఆహ్వానిస్తున్నామని మదనపల్లె జిల్లా సాధన సమితి పేర్కొంది.ఈ సందర్బంగా శనివారం వారు మాట్లాడుతూ మదనపల్లి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28,2025 ఆదివారం మదనపల్లెలోని జీఆర్టీ ఉన్నత పాఠశాల నందు రెండో దశ ఉద్యమ సన్నాహక సదస్సు జరిగింది.ఈ సదస్సుకు పలు రాజకీయ పార్టీల,ప్రజాసంఘాల,కుల సంఘాల,కార్మిక సంఘాల నాయకులు,మేధావులు,జర్నలిస్టులు హాజరు కావడం జరిగింది.మదనపల్లి జిల్లా ప్రకటన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనే సదుద్దేశంతో,మదనపల్లి జిల్లా పరిధిలోకి వచ్చే నాలుగు నియోజకవర్గాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని తీర్మానించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా తంబళ్లపల్లె నియోజకవర్గపు సమావేశం నేడు అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు బి.కొత్తకోట పట్టణంలోని బెంగళూరు రోడ్డు నందు గల షాదీమహల్ నందు జరుగు నన్నారు.కావున ఈ సమావేశమునకు తప్పక హాజరై,తగు సూచనలు, సలహాలు ఇచ్చి భవిష్యత్ కార్యాచరణలో భాగస్వాములు కావాలని వారు ఆహ్వానించారు.

# మూగబోయిన బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్

బూత్ బంగ్లాగా దర్శనమిస్తున్న బిఎస్ఎన్ఎల్ భవనం – ముళ్ళ పొదలతో దర్శనమిస్తున్న బిఎస్ఎన్ఎల్ కార్యాలయం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** గతంలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అంటే ఆ సిమ్ కార్డు కొనేందుకు ఎగబడేవారు ఎందుకంటే ప్రభుత్వానికి సంబంధించిన నెట్వర్క్ కనుక నాణ్యమైన నెట్వర్క్ ని అందిస్తుందన్న నమ్మకం ప్రజలకు ఉండేది దానికి తోడు కోట్లాది రూపాయలు వెచ్చించి అప్పటి రోజుల్లో ప్రజా ధనంతో భారీ భవనం నిర్మించారు. బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఇంత పెద్ద భవనం ఉందా అని ఆశ్చర్యం కలిగించే విధంగా నెట్వర్క్ సంబంధించిన పరికరాలను అమర్చారు.భారీ టవర్‌ను ఏర్పాటు చేశారు. అది ఎక్కడో కాదండి అన్నమయ్య జిల్లా చిట్వేలి నడిబొడ్డున ఉన్న బిఎస్ఎన్ఎల్ కార్యాలయ దుస్థితి ప్రభుత్వ సంబంధిత ఈ కార్యాలయానికి అధికారి ఉండడు ఎప్పుడు నెట్వర్క్ వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డు కొన్న వినియోగదారులు ఈ సిమ్ కార్డును ఎందుకు కొన్నామా అని తల పట్టుకునేలా మారింది ఇక్కడ పరిస్థితి. బయట గేటుకు వేసిన తాళం వేసినట్టే ఉంటుంది. అధికారుల లెక్కలు మాత్రం ఓ అధికారి అక్కడ పనిచేస్తున్నట్లు చూపుతున్నారన్నట్లు సమాచారం. అంత మంచి భవనం పరికరాలు భారీ జనరేటర్ సంబంధిత వాటికి కార్యాలయ సిబ్బందికి గదులు అన్ని వసతులు ఉన్నా అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్న మాదిరిగా మారిందని వినియోగదారులు విమర్శించే పరిస్థితి ఏర్పడింది. ఎన్నో సంవత్సరాల నుండి మూతపడిన ఈ కార్యాలయాన్ని తెరిపించే వారేలేకపోయారని ప్రజలు వాపోతున్నారు. కరెంటు పోతే బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ కట్ అవుతుంది. జనరేటర్ పనిచేయదు. అసలు పని చేసేందుకు అక్కడ ఎవరన్నా ఉంటే కదా అని అనుమానాలు తలెత్తుతున్నాయి. వాస్తవమే అక్కడి ఎవరూ లేరు అందుకే బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ పరిస్థితి ఇలా తయారయిందని వినియోగదారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన భవనం ప్రజలకు పనికిరాకుండా పోయిందన్న విమర్శలు గొప్పుమంటున్నాయి. లోపలికి వెళ్దామన్నా బయట భారీ గేటుకు తాళం ఎప్పుడూ వేసే ఉంటుంది. తొంగి చూస్తే ముళ్ళ పొదలు వాటి మధ్యన తిరుగుతూ పాములు వామ్మో ఇదేంది ఈ కార్యాలయ దుస్థితి లోపల అడుగు పెట్టాలంటే ఇది సామాన్యులు అడుగుపెట్టే ప్రదేశం కాదని బిఎస్ఎన్ఎల్ కార్డును వినియోగిస్తున్న వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికీ కనీసం ఒక్క నెల రోజుల నుండి పూర్తిస్థాయిలో బిఎస్ఎన్ఎల్ మూగబోయింది. కానీ ఎవరికీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అధికారులపై వినియోగదారులు దుమ్మెత్తి పోస్తున్నారు. చిట్వేలి మండలంలోని ఇలా ఉండడం దీనికి కారణం ఎవరు ఉన్నత స్థాయి అధికారులు కూడా ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. రాబోవు రోజుల్లో బిఎస్ఎన్ఎల్ 5జి నెట్వర్క్ గా రాబోతుందన్న సంకేతాలు కేంద్రం నుండి వెలువడుతున్న ఏమాత్రం నాణ్యతలేని నెట్వర్క్ ఇక్కడ ఉండడం బిఎస్ఎన్ఎల్ పేరుకు పెద్ద ఊరిలో దిబ్బలా మారిందని వినియోగదారులు అంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి బిఎస్ఎన్ఎల్ కార్యాలయాన్ని సందర్శించి తిరిగి మునుపటిపరిస్థితిని నెలకొల్పేలా ప్రజలకు సేవలందించేలా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపాలని లేకపోతే ఇలాగే ఉంటే బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ కార్యాలయం ఎదుట బిఎస్ఎన్ఎల్ వినియోగదారులందరూ ధర్నా చేయవలసిన పరిస్థితి కూడా ఏర్పడుతుందని ఆ శాఖకు హెచ్చరికలు వినియోగదారులుఇచ్చారు. ఇకనైనా ఆ శాఖకు సంబంధించిన ఏ అధికారి చొరవ చూపుతారు వేచి చూద్దాం.



## కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు దసరా కానుక : పరిశీలకులు దినేష్ రెడ్డి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ఆటో డ్రైవర్ల దసరా కానుక తంబళ్లపల్లె టిడిపి పరిశీలకులు దినేష్ రెడ్డి, మరియు స్పెషలాఫీసర్ అమర్నాథరెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారుల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దినేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 2,90,234 మంది లబ్ధిదారులకు రూ 15000 చొప్పున రూ 435.35 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు 870 మంది డ్రైవర్లకు రూ 1,30,50,000 కోట్ల చెక్కును ఆయన అందజేశారు. తంబళ్లపల్లె ఎన్నికల పరిశీలకులు సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాన్ని సూపర్ హిట్ తో పాటు ఆటో డ్రైవర్లకు దసరా కానుకతో అండగా నిలిచిన ఘనత దక్కించుకున్నట్లు చెప్పారు.ఆటో డ్రైవర్లు మరియు క్యాబ్ డ్రైవర్లు, ఇలా ఎన్నో రకాల డ్రైవర్లు వారి సేవలను రవాణా శాఖను ముందుకు నడిపేందుకు వారి పాత్ర కీలకమైంది అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుని నేడు కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తున్నట్లు కొనియాడారు. ఉదయం జడ్పీ హైస్కూల్ నుండి నాయకులు దినేష్ రెడ్డి, సోమశేఖర్లను నాయకులు ఘనంగా సన్మానించి ఆటోలలో ఎంపీడీవో కార్యాలయానికి ఊరేగింపుగా వచ్చారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, మండల అబ్జర్వర్ రెడ్డప్ప, ఆర్టీవో శివలింగప్ప, ఏఓ థామస్ రాజా,ఆరు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రజాదరణ కలిగిన నాయకుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

– ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన శారద రెడ్డి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రజల అభిమానం చూరగొన్న నాయకుడని మదనపపల్లె మునిసిపల్ కో – ఆప్షన్ మెంబర్ శారదా రెడ్డి పేర్కొన్నారు.ఏపీ లిక్కర్ స్కామ్ అక్రమ కేసులో బెయిలుపై విడుదలైన అనంతరం శుక్రవారం ఎంపీని ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శారదా రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలలో పెద్దిరెడ్డి కుటుంబానికి అత్యంత ప్రజాదరణ ఉందన్నారు.ఎంపీమిథున్‌రెడ్డిరాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కూటమి ప్రభుత్వంఅక్రమ కేసులు బనాయించిందన్నారు.వైసిపి నాయ కులు, ప్రజల అభిమానం ముందు తప్పుడు కేసులు నిలబడవ న్నారు.ఎంపీ మిథున్ రెడ్డిని కలవడానికి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు తరలివస్తున్నారని,ఇదేఆయనఇమేజీకినిదర్శనమన్నారు.నిరంతరం ప్రజా శ్రేయస్సుకైపనిచేసేమిథున్ రెడ్డి,పెద్దిరెడ్డి కుటుంబం వెంటే తామంతా నడుస్తామన్నారు.ఎంపితిరిగిప్రజాసేవకుపునరంకితమవుతారని ఆమె స్పష్టం చేశారు.



## ఆటో డ్రైవర్ల సేవలో" పథకం కింద ఆటో డ్రైవర్ల ఖాతాలో 15వేలు...ఎమ్మెల్యే నల్లారి



**కేవి పల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం"ఆటో డ్రైవర్ల సేవలో" పథకంతో ఆటో డ్రైవర్లకు ఏడాదికి 15, 000 వేలు చొప్పున తమ ఖాతాల్లోకి జమచేసి అర్హులైన ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. పీలేరు పట్టణంలోని ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో కూటమి శ్రేణులు ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారుల సమక్షంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దసరా కానుకగా ఆటో రిక్షా/మాక్సి క్యాబ్/ మోటార్ క్యాబ్ డ్రైవర్లకు "ఆటో డ్రైవర్ల సేవలో..." పథకంతో ఏడాదికి 15000 వేల రూపాయలు వారి ఖాతాల్లో జమచేయడంజరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల 90 వేల 234 మందికి గాను ఏడాదికి 435.35 కోట్లతో అర్హులైన ఆటో డ్రైవర్లకు లబ్ధి చేకూర నుందని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.స్వయం శక్తితో చెమటోర్చి కష్టపడే కార్మికులకు ప్రభుత్వం చేయూత నిచ్చి ఆదుకోవడంఅభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని కష్టాలు ఉన్నా ఆటో డ్రైవర్లకు సంక్షేమం అందించడం కోసం ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించడం జరిగిందనిఆయనతెలిపారు.ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కూటమినాయకులు, అనుబంధ సంఘాలు, గ్రామస్థాయినాయకులు, నియోజవర్గ ఆటో డ్రైవర్లు, నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## వాహన మిత్ర పథకం ఆటో డ్రైవర్లకు వరం : మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర క్రీడలు మరియు రవాణా శాఖల మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలతో వాహన మిత్ర పథకాన్ని రాయచోటిలో శనివారం నాడు టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు మండపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. మొత్తం 436కోట్లు ఖర్చు చేసి అమలు చేస్తున్న ఈ పథకం ద్వారాఅర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని హామీఇచ్చారు.అర్హత లేని వారు నిరాశ చెందవద్దని సూచిస్తూ,ప్రజలతోఎల్లప్పుడూ చంద్రన్న ప్రభుత్వం ఉంటుందని అన్నారు. రాయచోటి నియోజక వర్గంలో 1875 మంది లబి దారులు ఎంపిక అయ్యారని, ఇంకా అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్‌రవి, టిడిపి నాయకులు కూటమి నాయకులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## మిట్స్ యూనివర్శిటిలో నేషనల్ ఆటోమొబైల్ ఒలింపియాడ్ - 2025



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) నందు న్యూఢిల్లీలోని ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఏ.ఎస్.డి.సి) సహకారంతో నేషనల్ ఆటోమొబైల్ ఒలింపియాడ్ (ఎన్ఏఓ) 2025ను నిర్వహిస్తున్నట్లు శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కీర్తి అరోరా,ప్రాజెక్ట్ లీడ్ మరియు తృప్తిమాయి లెంకా,డిప్యూటీ లీడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కీర్తి అరోరా మాట్లాడుతూ నేషనల్ ఆటోమొబైల్ ఒలింపియాడ్ అనేది వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆటోమొబైల్ రంగం పట్ల జ్ఞానం మరియు మక్కువతో యువ మనస్సులను రగిలించే లక్ష్యంతో ఉన్న ప్రతిష్ఠాత్మక వేదిక అన్నారు.ఈ ఎడిషన్ ఈ ప్రాంతంలోని పాఠశాలల నుండి ఉత్సాహ భరితమైన భాగస్వామ్యాన్ని ఏర్పరచడమే కాకుండా పాఠశాలలోని స్కూల్ విద్యార్థులకు పోటీ మరియు ఆవిష్కరణల వాతావరణంలో తీసుకువెళ్లడానికి ఒక మంచి వేదికని అన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ 6వ తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న యువ విద్యార్థులు ఆటోమొబైల్ రంగంలో తమ ప్రతిభను మరియు ఆసక్తిని ప్రదర్శించడానికి ప్రోత్సహించడమే కాకుండా, పరిశ్రమ సహకారాలు మరియు జ్ఞాన-భాగస్వామ్య చొరవల ద్వారా భవిష్యత్తుకు సిద్ధంగా ఉండడానికి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన అన్నారు. ఆటోమోటివ్ నైపుణ్యాలను ప్రోత్సహించడం,విద్యా పరిశ్రమల వారధి, ఆవిష్కరణలను ప్రోత్సాహించడం,నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని నిర్మించడం మరియు భారతదేశంలో పెరుగుతున్న ఆటోమోటివ్‌రంగానికి భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రతిభను అభివృద్ధి చేయడం,కెరీర్ అవకాశాలకు పరిశ్రమ నిపుణులతోపరస్పరచర్యకు అవకాశం కల్పించడం ముఖ్య ఉదేశ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ స్వప్నిల్ జైస్వాల్,సాక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ హేమంత పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి సుఖంగా గమ్యానికి చేరండి

- ఎస్సై జి నవీన్ బాబు

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** రై రై రైసింగ్ అంటూ యువత గాలిలో తేలినట్లు స్పీడ్‌గా వెళితే ప్రమాదం ఎదురవుతుంది యువతలో ఉన్న స్పీడు ఉన్మత్తమైన చదువుపై చూపితే దారి చూపుతుంది. మైనర్ పిల్లలకు బైకులు ఇచ్చి వారి జీవితాలు పాడు చేయకండి తల్లిదండ్రులకు నా మనవి అని. చిట్వేలి మండల ఎస్సై జి నవీన్ బాబు, వెల్లడించారు. శనివారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు పూర్తి అవగాహన అవసరమన్నారు. యువత నూరేళ్ల జీవితాన్ని కొనసాగించాలి కానీ రై అంటూ బైకులపై విహారం చేస్తే ఆ బైకు తెచ్చి పెట్టే పాట్లు తల్లిదండ్రుల కు అగసాట్లు తెచ్చిపెడుతున్నాయని అన్నారు. మైనర్ పిల్లలకు ఎక్కువ సీసీ ఉండే బైకులు ఇచ్చి బయట ప్రమాదాలు జరిగినప్పుడు ఆ తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతం అని ఆ తల్లిదండ్రుల బాధ ఎలా ఉంటుందో యువత ఆలోచించాలన్నారు. పట్టుమని పదోవ తరగతి పూర్తిగానే యువత బైకులంటూ వాటిమీద విలాసంగా తిరగాలని ఆశకు పోయి ఆఖరికి నిరాశ ఎదురయ్యే పరిస్థితి యువత తెచ్చుకుం టున్నారని గుర్తు చేశారు. మైనర్ పిల్లలకు బైకులు ఇచ్చిన తల్లిదండ్రులపై కేసులు నమోదయితున్నాయని తెలియజేశారు. పాఠశాలల వద్ద ఆర్టీసీ బస్టాండ్ వద్ద పాత బస్టాండ్ లో అంబేద్కర్ సర్కిల్ వద్ద విచ్చలవిడిగా బైక్ లపై తిరిగితే భవిష్యత్తు పాడవుతుందే తప్ప అదే చదువు మీద దృష్టి పెడితే మీ జీవితానికి అర్థం పరమార్థం దొరుకుతుందని హితవు పలికారు. తల్లిదండ్రులు కూడా పెద్దల భవిష్యత్తుపై ఎంతో ఆశలు పెట్టుకున్న ఆ తల్లిదండ్రులకు నిరాశ మిగిలిస్తే వారు ఎంత ఆవేదన చెందుతారు అర్థం చేసుకోవాల్సిన అవసరం యువతపై ఉందన్నారు. చదువు జ్ఞానం తో పాటు అభివృద్ధి వైపు మళ్ళిస్తుందని గుర్తు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు., గ్రామాలలో అనుమానితులుగా తిరుగుతున్న వారిపై ప్రజలు ప్రత్యేక దృష్టి పెట్టాలని అనుమానం వస్తే మీ పంచాయతీలో ఉన్న మహిళా పోలీసులకు గాని చిట్వేలి పోలీస్‌స్టేషన్లో తెలపాలని చిట్వేలి మండల ప్రజలను ఆయన కోరారు.



## రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న శ్రీరామ రామాంజనేయులు

ఘనస్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** కోళ్లబైలు - 1 పంచాయతీ,స్థానిక వైయస్సార్ కాలనీ నందు వెలిసిన రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం శనివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది .ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు జాతరకు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి ఆశీస్సులు,దీవెనలు,ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలన్నారు.ప్రజలందరూ సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరు మీదగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంఆలయకమిటీ సభ్యులు శ్రీరామ రామాంజనేయులుకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేసి ఆలయ సంప్రదాయాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీసభ్యులువిజయభాస్కర్,శంకర్, రెడ్డి అంజన కుమార్,కొండా నగేష్,జీవీ రమణ, లక్ష్మీపతి,జీవీ నాయుడు,లోకనాథ్,వీరాంజనేయులు, ఫక్రుద్దీన్,రెడ్డి శేఖర్,నక్క బాలాజీ, రాజేష్, సాయి, సుమంత్,సిద్ధి,సోనుతదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఈ దారిలో వెళ్లాలంటే నరకమే

- పట్టించుకోని అధికారులు - ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండలంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులుమొత్తంతారులేచిపోయి గుంతలు పడ్డాయి దీంతో ఆ దారుల్లో వెళ్లాలంటే ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు సంబేపల్లి మండలం దుద్యాల పంచాయతీ కోటకాడపల్లి నుంచి వడ్డ పల్లెకు వెళ్లేలింకురహదారిమొత్తంతారు లేచిపోయి గుంతలు పడ్డాయి ఎక్కడ చూసినా దారి మొత్తం కంకర తేలిపోయింది శెట్టిపల్లి పంచాయతీ చిన్నబిడికి కి వెళ్లే రహదారి దేవపట్ల నుంచి బిడికి వరకు దారి మొత్తం మోకాటిలోతు గుంతలు ఏర్పడ్డాయి ద్విచక్ర వాహనదారులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుఅత్యవసరమైతేగ్రామానికిఎటువంటివాహనాలు రావాలన్న రావడంలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు నూతనంగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వమైన స్పందించి గ్రామాలకు రోడ్లను బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



## మానవత్వం చాటుకున్న వైయస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు టౌన్ న్యూ కృష్ణ నగర్ నివాసి అయిన పేరూరి శివ కి ప్రమాదవశాత్తు అతని రెండు కాళ్లు చచ్చుబడి పోయినవి ఈ విషయం స్థానిక వైసిపి బీసీ నాయకుడు కే ప్రసాద్. ఎం ఎఫ్ సి నుండి కోడూరు మండల వైస్ ఎంపీపీ కోడూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజ రెడ్డి కి విషయం తెలియజేయగా ఆయన వచ్చి శివాను చూసి పరామర్శించి నీ ఫిజియోథెరపీకి అయ్యే ఖర్చు నేను ఇస్తాను అని మాట ఇచ్చి సుమారు సంవత్సరమునకు ఒక లక్ష యాభై వేల రూపాయలుఖర్చుసుమొదటివిడతగా 15 వేల రూపాయలు నగదును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోడూరు పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర, వైసిపి పార్టీ ప్రసాద్ ఎం ఎఫ్ సి. న్యూ కృష్ణ నగర్ వైసిపి నాయకుడు కొప్పుల శంకరయ్య చేతులుమీదుగా విజయదశమి నాడు పేరూరు శివ కి నగదును అందజేశారు.

## వైసిపికి డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,షమీం అస్లాం సేవలు అమోఘం

- సన్మానించిన 10వ వార్డు కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,షమీం అస్లాం సేవలు వైఎస్ఆర్సిపికి అందించిన సేవలకు తగిన ప్రాధాన్యత లభించడం శుభపరిణామమని 10 వార్డు వైసీపీ కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి వైఎస్సార్సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్,మాజీ ఏపీఎండిసి షమీం అస్లాం స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరుగా ఎన్నికైన వేళ మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో దేశాయ్ ఫంక్షన్ హాల్ నందు శనివారం ఘనసన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా వారి ఇరువురిని సుగుణ ఆంజనేయులు దంపతులు శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మదనపల్లికి తగిన ప్రాధాన్యతనిస్తున్నారని కొనియాడారు.దేశాయ్ తిప్పారెడ్డి,షమీం అస్లాంలకు పదవులు కేటాయించడంతో మదనపల్లి నియోజకవర్గంలో వైసిపి మరింత బలోపేతమవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.



# ఓబిలి గ్రామంలో మతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమం



**పెనగులూరు, మేజర్‌న్యూస్** : మండలంలోని ఓబిలి గ్రామంలో శుక్రవారం మహబూబ్ సుభాని గ్యార్మీ గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులు షేక్. అలీ భాష, మాజీ సర్పంచ్ హబీబ్, షేక్. రషీద్, షేక్. బషీరా, షేక్. ఆరిఫ్, షేక్. గౌస్ బాషా, షేక్. మొహమ్మద్,జిఎస్. మొహిద్దిన్,షేక్. ఆసిఫ్,షేక్. తాహెర్ వీళ్లను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు,వీళ్ళుమాట్లాడుతూమహబూబ్ సుభాని గ్యార్మీ కొన్ని దశాబ్దాలుగా ఎంతో భక్తి శ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా గ్రామస్తులు ఏకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇదే గాక మూడవరోజు ఆదివారం సదింపులు చేసి ప్రతి ఇంటికి ప్రసాదం చేరవేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.నరేంద్రబాబు, నాగేంద్ర, గణేష్, వేణు,షేక్. అలీ భాష, షేక్. గౌస్ బాషా,షేక్.తాహెర్, మాజీ సర్పంచ్ హబీబ్, షేక్. ఆసిఫ్, షేక్. మొహమ్మద్, షేక్.ఆరిఫ్,షేక్.బషీరా,జిఎస్.మొహిద్దిన్,షేక్.రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎండిసి మోడల్ స్కూల్‌లో సెక్యూరిటీ గార్డ్ రవితేజ భౌతిక కాయానికి నివాళులు



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామ పంచాయితీ ఏపీఎండిసి మోడల్ స్కూల్‌లో సెక్యూరిటీ గార్డ్ రవితేజ అకస్మాత్తుగా మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి స్థానిక నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జి ,కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే, వైసీపీ శ్రేణులు

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్:** శుక్రవారం రాత్రి లక్ష్మీ నరసింహ కళ్యాణమండపంలో అనంతరాజంపేట వైఎస్ఆర్సిపి నాయకులు పసుపులేటి మణి కుమార్తె ప్రవళిక,విజయ్ కుమార్ ల వివాహానికి వైయస్సార్సీపి రాష్ట్ర అధికారప్రతినిధినియోజకవర్గఇన్చార్జిమాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీని వాసులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పుష్పగుచ్ఛం అంద జేశారు. ఈ కార్యక్రమానికి వైసీపీ సీనియర్ నాయకులు పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవు శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఆర్ వి రమణ, వైయస్సార్సీపి అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, అనంత రాజు పేట ఎంపీటీసీ బండారు మల్లికార్జున, మాదినేని వెంకట్ రెడ్డి కూడా హాజరైన సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఆటోడ్రైవర్ సేవ కార్యక్రమంలో పాల్గొన్న ముక్కా సాయి వికాస్ రెడ్డి



- రవాణా రంగ అభివృద్ధి, ఆటోడ్రైవర్ల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- రైల్వేకోడూరులో ఆటో డ్రైవర్ సేవ పథకం లబ్ధిదారులకు ముక్కా సాయి వికాస్ రెడ్డి చేతులమీదుగా ఆర్థిక సాయం అందజేత

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : ఆటో డ్రైవర్ సేవా పథకం కింద రైల్వే కోడూరు లో 1378 మంది ఆటో డ్రైవర్లకు అధికారులతో కలిసి చెక్ ను అందించిన ముక్కా సాయి వికాస్ రెడ్డి.రైల్వే కోడూరు వాహన మిత్ర పథకం ఆటో డ్రైవర్లకు వరం అని ఆటో డ్రైవర్లకు అండగా నిలిచిన



కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , నారాలోకేష్ కృషితో సేవ పథకం కింద లబ్ధిదారులకు చెక్కుల అందజేసిన ముక్కా సాయి వికాస్ రెడ్డి.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మరో హామీ నెరవేరుతూ, ఆటో డ్రైవర్ల సేవలో ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.15,000 ఆర్థిక సాయం అందజేయబడుతోంది.ఈ నేపథ్యంలో రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన 1378 మంది ఆటో డ్రైవర్లకు ఈ పథకం ద్వారా మొత్తం రూ. 2 కోట్లు 6 లక్షలు 70 వేల రూపాయలు లబ్ధి చేకూ రింది. రైల్వే కోడూరు తాసిల్దారు కార్యాలయం ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలొ రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారులకు చెక్ అందించారు.ఈ పథకం అమలుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్న ఈ పథకం వలన వర్గానికి నిజమైన భరోసా లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖా అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలు, ఆటో డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ల సేవలో పథకం - రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహం

- పాలాభిషేకాలు, ర్యాలీలతో సంబరాలు - ప్రతి పథకం ప్రజా సంక్షేమం కోసమే- మోహన్ రెడ్డి, దశరథ రామానాయుడు



**సిద్ధవటం మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల లో భాగంగా ఆటో డ్రైవర్ల కోసం సంవత్సరానికి 15000 ఆర్థిక సాయం అందించే పథకం ఈరోజు సిద్ధవటం మండలం హెడ్ క్వార్టర్‌లో టీడీపీ రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మరియు క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరథ రామానాయుడు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ వస్తున్నదని ఈరోజు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15000 రూపాయలు అందించే ఆటో డ్రైవర్ సేవలో పథకం నిర్వహించడం జరుగుతున్నదని రాష్ట్రంలో మొత్తం ఈ పథకం కోసం 435.36 కోట్లు ఖర్చు చేసి 2,90,243 మంది లబ్ధిదారులకు, ఆడవాళ్లకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందువల్ల ఆటో డ్రైవర్లకు తలెత్తే ఇబ్బందులను తగ్గించే విధంగా వారికి ఆర్థిక సాయం 15000 కూటమి ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. సంక్షేమము అభివృద్ధి కూటమి ప్రభుత్వం వల్లనే సాధ్యమవుతుందని ప్రజలందరూ గుర్తించి రాబోయే ఎన్నికలలో కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్‌రెడ్డి,క్లస్టర్‌ఇంచార్జ్ దశరథ రామానాయుడు, నిత్య పూజ స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్, ఎంపీపీ ప్రతినిధి చంద్రశేఖర్,సిద్ధవటంసర్పంచ్‌ప్రతినిధి ఓబులయ్య, ఆటో డ్రైవర్ సేవలో పథకం లబ్ధిదారులు మరియు మండలంలోని ప్రజలు పలువురు పాల్గొన్నారు.

# వీరిద్దరి బంధం చెరగని అనుబంధం

నాటి నుంచి నేటి దాకా ఒకటి మాట ఒకటి బాట ప్రజా సేవలో వారి బాట

**చిట్వేలి, మేజర్‌న్యూస్** : కొందరిని చూస్తే అసూయ పుడుతుంది రకరకాలుగా వారి హావభావాలపై చూస్తూ ఉంటారు. మాట ఒక్కటే పని ఒక్కటే చెప్పిన మాట తప్పేది లేదు అన్నా అని పిలిస్తే చాలు ఎక్కడున్నా వాలిపోతారు. ఈ అనుబంధం ఎప్పటిదో జరగరాని బంధంగా మారింది. అది ఎవరిది అనుకుంటున్నారా వారు ఎవరా అని ఆలోచిస్తున్నారా. అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం పరిధిలోని రాజు కుంట గ్రామంలోని ఇద్దరి మనుషుల మధ్య ఏర్పడ్డ బంధం నాటి నుండి నేటి వరకు చెరగరాని అనుబంధం అన్నట్టుగా నడిచిపోతున్న వారి జీవనశైలి ఒకరు సినీ రంగంలో ఒడిదుడుకులు లేకుండా కొనసాగుతూ మరొకరు కాంట్రాక్టర్ పనులతో ప్రజాసేవలో కొనసాగుతుంటే వీరిద్దరి కలయిక చిన్ననాటి నుండి ఇప్పటివరకు కొనసాగుతుంది. వారు ఎవరో కాదు రాజు కుంట గ్రామానికి చెందిన గుత్తి నరసింహ, నాన బాల నాగార్జున, రాజు కుంట గ్రామ అభివృద్ధి వారి లక్ష్యంగా ఆ గ్రామపంచాయతీని ఎక్కడికో తీసుకువెళ్లారు. జిల్లాకు ఈశాన్యంగా ఉన్న ఆ గ్రామం ఎందరికో ఆదర్శంగా మారింది. సర్పంచ్, ఎంపీటీసీ, ఎండిపెండెంట్గా గెలిచిన ఘనత వారిద్దరిదేనని జిల్లాలో గతంలో మారుమరోగింది. వీరు అన్నదమ్ములు అనుకుంటున్నారా కాదు అంతకుమించిన మంచి స్నేహితులు రాజకీయాల్లోనైనా ఒకే మాట సేవ చేసేందుకు ఒకే బాటను ఎంచుకున్నారు. అందుకే వారిద్దరిని ఆ గ్రామపంచాయతీలో ప్రజలు కూడా అంతగా ప్రేమిస్తారు. వారి పనుల్లో వారు బిజీగా ఉన్న ఆ గ్రామపంచాయతీలో ప్రజలు పేరు పెట్టి పిలవంగానే ఆ గ్రామంలోని ప్రజలకు ఏమి ఇబ్బంది వారి క్షేమాలను ముందు తెలుసుకొని ముందుకు వెళ్లడం వారి నైజం. ఇంత మధ్యకాలంలో ఆ మాట చిట్వేలి మండలమంతా మారం అవుతుంది వారు చేసే సేవ ఎలా ఉంటుందంటే ఈ చేతితో చేసామా అవతల చేతికి తెలియకూడదు అన్న విధంగా వారు సహకారం అందిస్తారు. చెప్పి చేసేది సాయం కాదు అన్న విధంగా నడుచుకుంటారు ఆ స్నేహితు లు హలో హలో అని పలక రించుకునే ఈ రోజుల్లో వాటికి దూరంగా ప్రజాసేవకు



దగ్గరగా ఉండే మనసున్న మనసు లా ఆ స్నేహితులుతీరునుచూసివారి సేవ ప్రజా సేవకు నాలుగు స్తంభాలుగా మారారని మండల వ్యాప్తంగా నానుడు మొదలైంది. దగ్గరికి వెళ్లి పలకరించి వారితో మాట్లాడితే వారి తత్వం తెలుస్తుంది. ఇది మేము చెబుతున్న మాట కాదు ప్రజలు అంటున్న మాట అంటూ ముందుకు సాగిపోతున్న వారి సేవ మరింతబలపడిప్రజలకు విశేష సేవలు అందించాలని మండలంలోని ప్రజలు కోరుకుంటున్నారు.

# వైకాపా సెంట్రల్,స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లకు ఘనసన్మానం



- డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,షమీమ్ అస్లాంలకు శుభాకాంక్షల వెల్లువ
- ఐకమత్యంతో పనిచేస్తూ పార్టీకి పూర్వవైభవం తీసుకొద్దాం
- నియోజకవర్గం ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మరియు వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మాజీ ఎపి ఎండిసి ఛైర్ పర్సన్ షమీమ్ అస్లాంలను ఘనంగా సన్మానించారు.పార్టీ ఆవిర్భావం నుండి విధేయులుగా అందిస్తున్న సేవలను గుర్తిస్తూ అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగిస్తూ గౌరవించడం జరిగిందని నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా శనివారం స్థానిక దేశాయ్ ఫంక్షన్ హాల్ నందు నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమం,అభినందన సభకు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,షమీమ్ అస్లాం,మునిసిపల్ ఛైర్పర్సన్ మనుజా రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ తనకు వచ్చిన పదవి ఏదైనా బాధ్యతగానే భవిస్తానని ప్రసాటించారు.పార్టీ తన సేవలను గుర్తించి గౌరవించడం పట్ల,ప్రజలకు,పార్టీ బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామ న్నారు. పదవులు వచ్చిన వారు,లేని వారు అనే తారతమ్యం ఉండదని,అందరం ఒక్కటిగా కలసి పనిచేద్దాం, పార్టీకి పూర్వవైభవం తెస్తూ,వైసీపీ జెండాను ఎగురవేద్దామని పిలుపునిచ్చారు.పార్టీ కార్యకర్తలను కార్యోన్ముఖులను చేస్తూ అధికార పార్టీ వైపాల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడదా మన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు సంతృప్తిగా వున్నారని,అదే స్పూర్తితో పార్టీ శ్రేణులకు అండగా ఉంటానని అందరం కలసి పనిచేద్దామని కోరారు.షమీమ్ అస్లాం మాట్లాడుతూ పార్టీలో అందరం రానున్న మూడేళ్లు అహర్నిశలు శ్రమిస్తూ,పార్టీని బలోపేతం చేయడంతోపాటు గత వైభవాన్ని తీసుకువద్దామన్నారు.కార్యకర్తలకు ఎంపీ మిథున్ రెడ్డి అండగా ఉంటారని ఎవరు అధైర్య పడవద్దని భరోసా నిచ్చారు.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ సమన్వయంతో పనిచేసి,పార్టీని గెలిపించుకోవాలని కోరారు. స్థానిక పార్టీ ప్రజా ప్రతి నిధులతో కార్యకర్తలు కలసి సమస్యలు అదిగమించాలని,తాము కూడ అండగా ఉంటామని పేర్కొన్నారు.నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ పార్టీలో జగనన్నకి,ఎంపీ మిధునన్నకు మదనపల్లి నియోజకవర్గంపైన ప్రత్యేక అభిమానం ఉందన్నారు.దీంతో పార్టీకి సేవలు అందిస్తూ,అభివృద్ధికి కృషి చేసిన వారిని గుర్తించి, గౌరవ స్థానం కల్పించిందన్నారు.దీని వెనుక ఎంపీ మిథున్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి సహకారం ఎంతోఉందని తెలిపారు.పార్టీలో అందరు ఐక్యంగా కలసిమెలసి ముందుకు సాగుతూ బలోపేతం చేద్దామన్నారు.అనంతరంస్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ షమీమ్ అస్లాంనూ, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిని శాలువ,పూలమాలలతో సన్మా నించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే పార్టీలో నాయకులు, కార్యకర్తలు,శాలువా,పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున, నాయకులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,రమణా రెడ్డి,రామచంద్రా రెడ్డి,వెలుగు చంద్ర, సాయి శేఖర్ రెడ్డి,నర్రీ బాబాయ్,నాగిరెడ్డి,3వ వార్డు నూరుల్లా, కొత్తపల్లె మహేష్ బాబు, సర్పం చులు శరత్ రెడ్డి, మహేష్,మహిళా నాయకులు శారదా రెడ్డి,మేరీ, నాగమణి, అమ్మాజాన్, షమా, శ్యామల,కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్,ఖాజా,ఈశ్వర్ నాయక్,రాజేష్, ప్రసాద్ బాబు, సుగుణ ఆంజ నేయులు,కోటూరి ఈశ్వర్,చరణ్,స్థానిక సంస్థల ప్రజా ప్రతి నిధులు,నాయకులు,కార్య కర్తలు పాల్గొన్నారు.



# నకిలీ మద్యం కేసులో 10 మంది అరెస్టు..

మరో నలుగురి కోసం గాలింపు - ఎక్సైజ్ కమిషనర్ జయరాజ్



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువులో కల్తీ మద్యం తయారీ కేసులో శనివారం ఎక్సైజ్ కమిషనర్ జయరాజ్,కడప, అన్నమయ్య జిల్లాల ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి,మధుసూదన్ ఎక్సైజ్ సూపరెండెంట్ ములకలచెరువు ఎక్సైజ్ స్టేషన్ వద్ద నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ కమిషనర్ జయరాజ్ మాట్లాడుతూ నకిలీ మద్యం కేసులో మొత్తం 14 మంది నిందితులు వారిలో ఇప్పటి వరకు10మంది అరెస్టు చేశామని, మరో నలుగురు నిందితులు పరారీలో ఉండగా వారికోసం ప్రత్యేక నాలుగు బంధాలు గాలిస్తున్నాయని వారిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని, పట్టుబడిన నిందితుల నుండి 15000బాటిల్స్180 ఎమ్ ఎల్, స్ప్రిట్ 700లీటర్లు,తయారు చేసిన మందు 1000లీటర్లు, కలపడానికి బ్లెండ్, 2మిషన్లు స్వాధీనం చేసుకున్నామని వాటి విలువ సుమారు కోటి 75 లక్షలకు పైగా విలువ చేసే కల్తీ మద్యం, యంత్రాలు, వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.ఈ మీడియా సమావేశంలో ఎక్సైజ్ కమిషనర్ జయరాజ్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు ఎక్స్చేంజ్ సూపర్నెంట్ అన్నమయ్య జిల్లా మధుసూదన్,ఏఈఎస్ జోగేంద్ర, సిఐలు హిమ బిందు, నీలకంఠేశ్వర్ రెడ్డి,కిషోర్, జహీర్ అహ్మద్, డిటిఎఫ్ సిఐ ఎల్లయ్య, ఎస్సైలు జబీబుల్లా, సతీష్, మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అదిత్యలో ఉత్తమ భవితవ్యానికి మనవైఖరి,ప్రవర్తనపై అవగాహన సదస్సు

- హాజరైన ఉస్మానియా ప్రొఫెసర్ ఎం.ఎల్.సాయి కుమార్



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :**
అదిత్య ఇంజినీరింగ్ కళాశాలలోని కెరీయర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఉత్తమ భవితవ్యానికి మనవైఖరి మరియు ప్రవర్తన అనే అంశంపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఫస్ట్ ఇయర్ బి.టెక్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎం.ఎల్.సాయి కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ రిసోర్స్ పర్సనుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఆయన ప్రేరణాత్మక ప్రసంగంలో మంచి వైఖరి,ప్రవర్తన, వ్యక్తిత్వ వికాసం మరియు జీవితం పట్ల సరైన దృక్పథం ఎలా ఉండాలనే అంశాలపై వివరంగా మాట్లాడారు.విద్యార్థుల్లో నైతిక విలువలు, సానుకూలత మరియు లక్ష్యసాధనలో నిబద్ధత పెంపొందించాలన్న దిశగా ఈ సమావేశం దోహదపడింది.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నతికి సరైన ప్రవర్తన,దృక్పథం ఎంత ముఖ్యమో వివరించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పాటు అందుతుందని తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాయుడు కూడా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు తమ ప్రవర్తన,దృక్పథాన్ని మెరుగుపరచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే అంశంపై స్పూర్తిదాయకంగా మాట్లాడారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కెరీయర్ గైడెన్స్ సెల్‌ను ఆయన అభినందించారు.హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ టి.అమరనాథ్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని,ఇటువంటి విలువాధారిత కార్యక్రమాలు విద్యార్థుల లోతైన అభివృద్ధికి ఎంత అవసరమో చెప్పారు. కార్యక్రమం ముగింపులో కెరీయర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ కె.ఈశ్వర రెడ్డి ధన్యవాద ప్రసంగం ద్వారా సమావేశాన్ని ముగించారు.రిసోర్స్ పర్సన్, అతిథులు, అధ్యాపకులు మరియు విద్యార్థులందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# భక్తులకు కన్యకా పరమేశ్వరి అలంకారంతో దర్శనం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక ఆర్యవైశ్య సమాజంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆర్యవైశ్యుల కులదేవత వాసవి కన్యక పరమేశ్వరిదేవి వాసవాంబాదేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రైల్వేకోడూరులోని ఆర్యవైశ్యులందరూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం,యువజన సంఘం, మహిళా మండలి ,ఆర్యవైశ్య సమాజం, కన్యకా పరమేశ్వరి దేవస్థానం సభ్యులందరూ పాల్గొనడం జరిగినది.





# పీలేరు మండలంలో కుండపోత వర్షం : జలమయమైన ఆర్టీసీ బస్టాండ్



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు మండలంలో శనివారం ఉదయం రెండు గంటలపాటు కుండపోత వర్షం పడింది . సుమారు 75 మిల్లీమీటర్లు (మూడు పదున్నుల) వర్షం కురిసింది. రాకపోకలు నిలిచిపోయాయి. చెరువులలో కుంటలలో నీరు చేరాయి. ఎన్ను దశలో ఉన్న వరి పొలాలలో పూత రాలిపోయింది. సేద్యపు భూములలో నీళ్లు నిలిచాయి. మామిడి బొప్పాయి టమోటా పంటలకు ఊరట లభించింది. గార్గేయ ప్రాజెక్టు పూర్తిగా నిండటంతో పించా నది ఏరు పారుతున్నది. ఈ నదికి అనుసంధానంగా ఉన్న అగ్రహారం చెరువు చింతాలచెరువు అయ్యప్ప నాయని చెరువు 75% నిండాయి. పట్టణం నడిబొడ్డులో ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌దుకాణాలు పూర్తిగా నీటితో నిండిపోయాయి.సుమారురెండు అడుగుల ఎత్తు లో వర్షపు నీరుచేరడంతోవ్యాపారాలన్నీ స్తంభిం చాయి. చాలా వరకు వ్యాపారస్తులు నష్టపోయారు. అగ్నిమాపక వాహనం వచ్చి నీటిని కాలువలో మళ్ళించారు. ఆర్టీసీ బస్సులన్నీ గ్యారేజీ వైపు మళ్ళి ంచారు. గత ఐదు సంవత్సరములుగా ఇదే పరిస్థితి ఏర్పడింది. స్వల్ప చినుకులు వస్తే బస్టాం డులో నీరు చేరుతున్నాయి.పత్రికలలోవార్తలువచ్చినప్పటికీని యాజమాన్యం పట్టించుకోలేదు. బస్టాండుకు పడమర భాగంలో గ్యారేజీ నుండి టెలిఫోన్ కార్యాలయం పక్కనుండి కాలవలను కట్టించారు. వర్షపు నీరు అంతయు ఈ కాలువ ద్వారా అయ్యప్ప నాయిని చెరువుకువెలుతాయి.బస్టాండ్ ఉన్న నీరు అంతయు బస్టాండు లోపల భాగంలోనే ఉంటాయి. ప్రత్యామ్నాయం చేయు టకు అధికా రులు విఫల మయ్యారు. బస్టాండ్ నుండి పడమర భాగంలో ఉన్న కాలువకు అండర్ గ్రౌండ్లో కాలువ తీసి పైపులు బిగిస్తే వర్షపు నీరు అంతయు ఆ కాలువ ద్వారా చెరువుకు చేరుతాయి. రోడ్డు రవాణా శాఖ మంత్రి మండపల్లిరాంప్రసాద్‌రెడ్డిబాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ఇంతవరకు పీలేరు బస్టాండుకు వచ్చి తనిఖీచేసినదాఖలాలులేవు.ఆయన ఇప్పటికైనా స్పందించిబస్టాండుకార్యాలయంగ్యారేజీలను తనిఖీ చేసి,వర్షపునీరుచేరకుండాప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేయాల్సిన బాధ్యత అతనిపై ఉన్నది.

# మదనపల్లెలో క్రై,ఫోర్డ్ ఆధ్వర్యంలో స్టెమ్ ల్యాబ్ ఏర్పాటు

జడ్పీ హైస్కూల్ నందు ప్రారంభించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా - పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ వెల్లడి




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎమ్మెల్యే షాజ హాన్ బాషా శనివారం ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమానికి డివిజినల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ లోకేశ్వర్ రెడ్డి,ఎంఈఓలు ప్రభాకర్ రెడ్డి, రాజగోపాల్,జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ సుబ్బారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ మాట్లాడుతూ ఈ స్టెమ్ ల్యాబ్ ప్రభుత్వ పాఠశాలల్లోనే నిర్వహించడం జరుగు తుందన్నారు.ఇందుకు క్రై సంస్థ పూర్తిగా పేద పిల్లలు ఆరు నుండి 18 సంవత్సరాలు వరకు పిల్లలందరూ బడిలో చదువుకొని మంచి మార్కు లతో పాస్ అవ్వాలని అందులో అమ్మాయిలు బాగా చదువుకొని రాణించి ఉన్నత స్థానానికి ఎదగాలని లక్ష్యమన్నారు.ఈ సైన్స్ ల్యాబ్‌తో సాంకేతిక పరి జ్ఞానాన్ని అనుసరిస్తూ రాబోవు రోజుల్లో శాస్త్ర వేత్తలు, ఇంజనీర్లుగా, డాక్టర్లుగా పేద పిల్లలు సమాజంలో ఎదగాలనే లక్ష్యం దాగి ఉందన్నారు. కావున ఈ స్టెమ్ ల్యాబ్ ని జడ్పీ హైస్కూల్లోని 1400 మంది పిల్లలు ఉపయోగించుకోవాలని లలితమ్మ అకాంక్షించారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ స్టెమ్ ల్యాబ్ ప్రతి మెటీరియల్ ని అబ్జర్వ్ చేసి అది ఎందుకు ఉపయోగపడుతుందనే అంశాన్ని ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకు న్నారు.నాణ్యమైన బోధనతో సైన్సు టెక్నాలజీ ,ఇంగ్లీషు,మ్యాథ్స్ కు సంబంధించిన మెటీరియల్స్ ఈ ప్రయోగశాలలో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉపయోగించుకొని ప్రతి విద్యార్థి రాబోయే రోజుల్లో మంచిగా మార్కులు, జ్ఞానాన్ని బిల్డ్ చేసుకోవడానికి ప్రాక్టికల్‌గావిద్యార్థులుప్రాక్టీస్ చేసి కలలను సాధించే విధంగా ల్యాబ్ ఉపయోగ పడుతుం దన్నారు. చాలామంది పేద విద్యార్థులు సైంటిస్టులు కావాలని కలలను కంటుంటారని,అయితే వారికి సైన్స్ ల్యాబ్ కు అందుబాటులో లేకపోవడం వల్ల వారు సాకారం చేసుకొని పరిస్థితి నెలకొందని, అలాంటి వారికి ఈ స్టెమ్ ల్యాబ్ స్టెమ్ చాలా ఉపయోగపడుతుందని గుర్తు చేశారు.డివిజనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మాట్లాడుతూఇలాంటి ల్యాబ్ ప్రభుత్వ పాఠశాలలకి చాలా బాగా ఉపయోగపడు తుంద న్నారు.ఈ ల్యాబ్ ఇచ్చినందుకు క్రై సంస్థకి ధన్య వాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు,విద్యార్థులు పోర్డ్ సంస్థ సిబ్బంది నరసింహులు,నిర్మల,సుభాషిని,జలజ,అల్తాఫ్,స్వర్ణ, శైలజ,రమణలు పాల్గొన్నారు.

# విద్యుత్ సారూ..ఇటు వైపు చూడరూ...!

- ప్రాణభయంతో వనికి పోతున్న దుకాణదారులు
- చెట్ల నిండా కరెంటు తీగలే
- పట్టించుకోని విద్యుత్ శాఖ




**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని ఫారెస్ట్ ఆఫీస్ మెయిన్ రోడ్డుకు ఉన్న కాంప్లెక్స్ లో దుకాణదారులు తమకు షాక్ తప్పదని బెంబేలెత్తుతున్నారు. ఈ ప్రాంతం లో ఎన్నో దుకాణాలలో రోజు చాలా మంది వ్యాపారాలు సాగిస్తున్నారు. కాంప్లెక్స్ పైన ఉన్న చెట్లకు కరెంట్ తీగలు అల్లుకుని ఉన్నాయి. ఏం మాత్రం చెట్లకు కరెంటు వచ్చినా ప్రతి ఒక్కరికి కరెంట్ షాక్ అయ్యే ప్రమాదంఉంది.అయితే బహి రంగంగాకనపడుతున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదని, ప్రతి శనివారంమరమత్తుల పేరుతో విద్యుత్ ఆపే అధికారులు మరి మా ఇబ్బందులు తొలగించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని,ఏదైనా జరిగితే అనేక ప్రాణాలుపోయేఅవకాశంఉందని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి కాంప్లెక్స్ మీద ఉన్నచెట్లను తొలగించి ప్రజలనుకాపాడుతారనికాంప్లెక్స్ ప్రజలు కోరుతున్నారు.

# ప్రజారవాణా వ్యవస్థలో ఆటోడ్రైవర్ల పాత్ర క్రియాశీలకం

మదనపల్లె సబ్ కలెక్టర్ కళ్యాణి,ఆర్టీఓ అశోక్ ప్రతాప్ రావు,మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్,రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు రూ.15 వేలు ఆర్థిక సాయం అందించడంలో భాగస్వామి కావడం చాలా ఆనందంగా ఉందన్నారు.పశ్చిమ దేశాలలో బస్సులు,మెట్రో ట్రైన్ లాంటి ప్రజా రవాణా వ్యవస్థ ఎక్కువగా ఉపయోగంలో ఉంటుందని, భారతదేశంలో జనాభా ఎక్కువగా ఉండటం వలన ప్రజా రవాణా సరిపోదన్నారు. అందువల్లే ఆటోలు క్యాబుల అవసరం చాలా ఎక్కువగా ఉంటాయన్నారు.పట్టణాలలో సేవలందించడమే కాకుండా గ్రామాలను పట్టణాలను కలిపే కీలకమైన పాత్రను ఆటో డ్రైవర్లు పోషిస్తున్నారని పేర్కొన్నారు.తాను సివిల్ సర్వీసెస్ పరీక్షకు ప్రిపేర్ అయ్యేటప్పుడు, ఇంటర్వ్యూకి వెళ్లేటప్పుడు ఆటో డ్రైవర్ల ద్వారా తీసుకున్న సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. విద్యార్థిగా ఉన్న సమయంలో ఎంతోమంది ఆటో డ్రైవర్లతో భావోద్వేగమైన సంబంధాలు తనకు ఉన్నాయని పేర్కొన్నారు.ఇంటర్వ్యూకి వెళ్లే సమయంలో ఆటోలో వెళుతుండగా తన ఆందోళనను ఆటో డ్రైవర్ గుర్తించి ఇంటర్వ్యూ బాగా జరుగుతుంది సార్ అని చెప్పి మానసికంగా ధైర్యాన్ని ఇచ్చిన ఆటో డ్రైవర్ను మరచిపోలేనన్నారు.ఆటో డ్రైవర్లకు ఈరోజు అందించే రూ.15,000 ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబాల అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచిం చారు.సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా అమలు చేస్తున్నామని,జీఎస్టీ 2.0 ద్వారా ఆటో డ్రైవర్లకు ఆటో మెయింటెనెన్స్ ఖర్చు తగ్గిందని తెలిపారు.అన్నమయ్య జిల్లావ్యాప్తంగా మొత్తం 8,835 లబ్ధిదారులకు రూ.13.25 కోట్ల నగదు జమవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం మాత్రమే ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు.గతంలో పేదలందరికీ ఇళ్ల పథకంలో కేవలం కేంద్ర ప్రభుత్వం అందించే సహాయాన్ని మాత్రమే ప్రజలకు ఇచ్చే వారిని ప్రస్తుత ఎన్డిఏ ప్రభుత్వం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయన్నారు.ఈరోజు అమలు చేస్తున్న ఆటో డ్రైవర్ల సేవలో పథకం సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో లేదని అయినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు.నారా లోకేష్ విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేశారని,ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఏ చిన్న సమస్య లేకుండా మెగా డీఎస్సీని పూర్తి చేశారన్నారు.ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆటోడ్రైవర్లకు రూ.15వేలనగదునుఅందివ్వడంకేవలంఆర్థిక సహాయం మాత్రమే కాదని,వారి ఆత్మగౌరవాన్ని పెంచడమన్నారు.లబ్ధిదారులకు సమస్య ఉంటే వారి సమస్యను రవాణా శాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె మున్సిపల్ కమిషనర్ ప్రమీల,బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య,మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎస్.ఏ.మస్తాన్,మండిపల్లి మధుసూదన్ రెడ్డి,నవీన్ చౌదరి,జెసిబి వేణు,ఆటో యూనియన్ నాయకులు రెడ్డి బాషా,శ్రీరాములు,ఖాదర్ బాషా రవాణా శాఖ అధికారులు,సిబ్బంది మరియు మదనపల్లి నియోజకవర్గ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.






# మా గోడు వినిపించుకోండి మహాప్రభో

శ్రీనిధి ఇన్సెంటివ్ ఇవ్వాలి10. రాజకీయ వేధిం పులు అక్రమ తొలగింపులు ఆపాలి. 11.జీతాలు విం అకౌంట్లో లేకుండా వారి వారిఅకౌంట్లోపొందుపరచాలి.11 డిమాండ్లను ప్రభుత్వం వారు దృష్టిలో ఉంచుకొనివివోఎల విన్నపాన్ని ఆలకించి వివోఎల సమస్యలను పరిష్కరించాలని ఒంటిమిట్ట వివోఎల యూనియన్ అధ్యక్షుడు కొండయ్య ఆధ్వర్యంలో ఏపీఎంకు వినతి పత్రం అందజేయడం జరిగింది.




# ఆరు నెలలుగా కార్యదర్శి లేని పీలేరు పంచాయతీ

**పీలేరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గం కేంద్రమైన పీలేరు పంచాయతీలో గత ఆరు నెలలుగా కార్యదర్శులు లేని కారణంగా పనులను నిమిత్తం వచ్చేవారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్లు మాత్రం కార్యాలయంలో కూర్చొని ఇంటి పన్నులు వసూలు చేసుకొనుచున్నారు. ఆరు నెలలకు మునుపు కార్యదర్శిగా ఉన్న గురు మోహన్ బదిలీపై తంబళ్లపల్లి నియోజకవర్గానికి వెళ్లారు. ఈఓఆర్డి లతీఫ్ ఖాన్ ఇన్చార్జి కార్యదర్శిగా ఉండే వారు ఆయన కూడా పదోన్నతి పై ఎంపీడీవో గా రామసముద్రం కు వెళ్లారు. త్రాగునీటి సరఫరా విద్యుత్ సరఫరా ఇంటి ప్లాన్ అప్రూవల్ పరిశీలన విద్యుత్ మీటర్ కోసం ఎన్ఓసీలు, నేమ్ ట్రాన్స్ఫర్ , బెయిల్ సాల్వెన్సీ సర్టిఫికెట్ లు, సమస్యలపై ఫిర్యాదు ఇవ్వడానికి కార్యదర్శి లేరు సర్పంచ్ మాత్రం నామమాత్రం గానే ఉన్నారు. కార్యాలానికి మాత్రం రోజు హాజరవుతున్నారు. గతంలో జరిగిన అవకతవకలపై చెక్ పవర్ రద్దు చేశారు. టిడిపి మండల స్థాయి నాయకులు కార్యాలయానికి వచ్చి పోతున్నారు. ఆరో ప్లాంట్లలో పని చేసే సిబ్బందికి 11 నెలల నుంచి జీతాలు ఇవ్వలేదు. మురికినీటి కాలువలు అన్ని దోమల ఉత్పత్తి కేంద్రాలుగా ఉన్నాయి. ఫాగింగ్ మిషన్లు ఉన్నప్పటికీని అవి నిరుపయోగంగా ఉన్నాయి. ఓవర్ ట్యాంకులను శుభ్రపరచడం వాటర్ మ్యాన్లు వదిలేశారు. శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్పందించి కార్యదర్శిని నియమించుటకు చొరవచపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

